తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

12 ఫిబ్రవరి 2024

సంపుటి: 01

సంచిక: 255

పేజీలు: 8

వెల రూ.5.00

Epaper: www.tharangalu.com

Published From:Hyderabad, Circulated to: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,Sangareddy,Warangal,Kurnool,Kadapa, Amaravathi,Krishna




## సిండికేట్ దందాకు అండగా..

# "ఎక్సైజ్ అధికారులు"

- రాయపర్తి లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు...
- వేంకటేశ్వర వైన్స్ యజమానుల రూటే సెపరేటు...
- బెల్ట్ షాపులకు మద్యం తరలించేందుకు హెూల్ సేల్ కౌంటర్ ఏర్పాటు...
- ధనార్జనే ధ్యేయంగా సిండికేట్ దాందాకు తెర...
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైన్స్ యజమానులు...
- మామూళ్ల మత్తులో సంబంధిత అధికారులు...
- చర్యలు తీసుకోవాలంటున్న మండల ప్రజలు...



**తరంగాలు ప్రతినిధి/రాయపర్తి:** రాయపర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వైన్స్ యజమానులు యదేచ్ఛగా మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం నుండి మద్యం దుకాణాలు దక్కించుకున్న వారు ఎవరైనా సరే ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం మాత్రమే వైన్స్ షాపులలో మద్యం విక్రయించాల్సి ఉంటుంది. కానీ రాయపర్తి లోని వెంకటేశ్వర వైన్స్ యజమానులు మాత్రం అలాంటి నిబంధనలు పాటించడం లేదనే వాదన మండల కేంద్రంలో చర్చనీయాంశంగా మారుతోంది.ధనార్జనే ధ్యేయంగా వైన్స్ యజమానులు సులువుగా ఎక్కువ లాభాలను అర్జించేందుకు సిండికెటుగా మారి చక్రం తిప్పుతున్నారు.ఎక్సైజ్ అధికారుల అండదండలతో సిండికేట్ దందాకు తెరలేపి గ్రామాలలో బెల్ట్ షాపులను పెంచి పోషిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండల పరిధిలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా సుమారు 250 నుండి 300 వరకు బెల్ట్ షాపులు ఉన్నాయి. బెల్టు షాపులకు మద్యం తరలించేందుకు ప్రత్యేకమైన హెూల్ సేల్ కౌంటర్ ను వేంకటేశ్వర వైన్స్ షాపు లో ఏర్పాటు చేశారు. ఈ కౌంటర్లో ఒక క్వార్టర్ కు 10 నుంచి 15 రూపాయలు, ఆఫ్ బాటిల్ కు 20 నుంచి 30 రూపాయలు, ఫుల్ బాటిల్ కు 40 నుంచి 60 రూపాయలు, బీరుకు 15 నుంచి 20 రూపాయలు ఎమ్మార్పీ కంటే అదనంగా వసూలు చేస్తు బెల్ట్ షాపులకు మద్యం విక్రయిస్తారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి వైన్ షాపులు నిర్వహించిన వారిపై ఎక్సైజ్ శాఖ అధికారులు ఫైన్ విధించడంతోపాటు వైన్ షాపులను సీజ్ చేసే అధికారం ఉంటుంది. కానీ నియంత్రించాల్సిన ఎక్సైజ్ అధికారులే సిండికేట్ దందాకు అండగా ఉన్నారనే విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. వైన్స్ షాపుల నుండి భారీగా ముడుపులు ముట్టడంతో సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘనల ద్వారా నెలనెలా లక్షల రూపాయలు ఎక్సైజ్ శాఖకు మామూళ్లు మిగతాది 2లో



## మేడారం జాతరకు

# సర్వం సిద్ధం

- వన దేవతలను దర్శించుకున్న మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క...



**తరంగాలు ప్రతినిధి/ములుగు:** మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు సర్వం సిద్ధం చేసినట్లు మంత్రి సీతక్క తెలిపారు. ఆదివారం తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతలను జిల్లా అధికారులతో కలిసి రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క దర్శించుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అధికారులు అన్ని విధాలుగా సిద్దంగా ఉండాలని రాష్ట్ర మిగతాది 2లో



# ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి

**తరంగాలు/తొర్రూర్:** ఈత సరదా ఇద్దరి ప్రాణాలను బలిగొంది.చెరువులోకి ఈతకు వెళ్లిన ఇద్దరు పిల్లలు మృత్యువాత పడ్డారు. ఈ విషాధ ఘటన ఆదివారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం అమ్మాపురంలో చోటుచేసుకుంది. ఇద్దరు పిల్లలు మృత్యువాత పడడంతో తల్లిదండ్రుల రోజున మిన్నంటాయి. బాలుర మృతితో అమ్మాపురం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలోని బుడగ జంగాల కులానికి చెందిన మిగతాది 2లో

# ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు

- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు....
- వర్ధన్నపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్...



**తరంగాలు/వర్ధన్నపేట:** ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.ఆదివారం వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామంలోని ఇసుక మాఫియా పై వర్ధన్నపేట పోలీసులు మెరుపు దాడి చేశారు.ఈ దాడిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఒక జేసిబి తో పాటు ఆరు ట్రాక్టర్ల ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. చట్టానికి ఎవరూ చుట్టం కాదని ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఏమాత్రం ఉపేక్షించేది లేదని,అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు.ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కావ్య హాస్పిటల్లో ఎండో క్రైనాలజీలో హై ప్రొఫైల్ సేవలు

03లో..

## ఎఫ్.ఎల్.సీ ప్రక్రియను పరిశీలించిన కేంద్ర ఎఫ్ఎల్‌సిల పరిశీలకులు తిలైవెల్

03లో..



## పిల్లల జాబిల్లి పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి :** పట్టణంలోని గ్రంధాలయం నందు ఉపాధ్యాయులు , ప్రముఖ కార్టూన్ ఆర్టిస్ట్, రచయిత వడ్డేపల్లి వెంకటేష్ నూతనంగా రచించిన లిపిల్లల జాబిల్లి పుస్తకాన్ని అవిష్కరించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్ ఆర్ ఈ సంద్భంగా మాట్లాడుతూ వడ్డేపల్లి వెంకటేష్, ఉపాధ్యాయుడిగా బాధ్యతలు చేపడుతూనే, వారి కార్టూన్స్, రచనలు ఎప్పుడూ సామాజిక బాధ్యతలు కలిగి ఎంతో సందేశాత్మకంగా ఉంటాయని వారిని అభినందించారు ... పిల్లల వికాసం కోసం వారు రచించిన ఈ పిల్లల జాబిల్లి పుస్తకం కూడా చాలా బాగుందని ఇది ప్రతిఒక్కరికీ అందజేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## ఏజెన్సీ గీత కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

**సినీ నటుడు సుమన్ తల్వార్**



**తరంగాలు / నర్సంపేట:** ఏజెన్సీ ప్రాంతంలో 50 ఏళ్లుగా తాటి చెట్లు ఎక్కి జీవిస్తున్న గీత కార్మికులకు అబ్కారి శాఖ గుర్తింపు కార్డులు ఇవ్వాలని సినీ నటుడు సుమన్ తల్వార్ అన్నారు. నర్సంపేట మండలం సర్వాపురం, ద్వారక పేట గౌడ సంఘాల ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ ఆలయంలో కంఠ మహేశ్వరుని ఉత్సవాలను సుమన్ తల్వార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గౌడ వృత్తిని నిర్వీర్యం చేసేందుకు ఇతర కులస్థులు తాటి చెట్లు ఎ.క్కుతున్నారన్నారు. ఎన్నో ఏళ్లుగా గీత కార్మికులకు గుర్తింపు కార్డులు లేక పోవడంతో ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్థిక సహాయం, ఎక్స్ గ్రేషియా, సంక్షేమ పథకాలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గీత కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉండాలని సూచించారు. రాజ్యాంగం ద్వారా లభించాల్సిన విద్య, వైద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు దక్కాలంటే రాజకీయాలకు అతీతంగా రాష్ట్రం లోని అన్ని గౌడ సంఘాలు ఐక్య పోరాటాలు చేయాలన్నారు.మూడు రోజుల పాటు నిర్వహించే రేణుక, ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు మన సంస్కృతి కి అద్దం పడతాయాని సుమన్ తల్వార్ తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సుమన్ తల్వార్ ను పూల బొకే, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు శీలం వీరన్న గౌడ్, రాష్ట్రప్రచారం కార్యదర్శి గోడిశాల సదా నందం గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, మచ్చిక రాజు గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, కల్లెపు వెంకట్ గౌడ్, కొండలే రాము గౌడ్, గంధసిరి సాంబ్రాజ్యం గౌడ్, వెంకట్ గౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికైన డిస్నీ ల్యాండ్ విద్యార్థి



**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ లోని డిస్నీ ల్యాండ్ ఇ టెక్నో పాఠశాల 10వ తరగతి విద్యార్థి జంగా. మణి సంకల్ప్ రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్ అవార్డుకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ శోభారాణీ, డైరెక్టర్లు రాకేష్ భాను, దినేష్ చంద్ర తెలిపారు. ఇటీవల జిల్లా స్థాయి లో జరిగిన జిల్లా స్థాయిలో జరిగిన ఇన్ స్పైర్ ఎగ్జిబిషన్ ప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శన కనబరచి రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్ అవార్డుకు ఎంపిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. "హైడ్రాలిక్ స్టాండ్ టు టూ వీలర్స్" అనగా ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు సైడ్ స్టాండ్ తీయకుండా ప్రయాణించున్నప్పుడు ప్రమాదాలకు గురి కాకుండా తీసుకునే నివారణా చర్యలు అనే అంశం పై చక్కటి ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్ అవార్డుకు ఎంపికైన విద్యార్థి జంగా మణి సంకల్ప్ ను పాఠశాల ముఖ్య సలహాదారులు డి. మల్లయ్య, డి. సదయ్య, బి. లక్ష్మీనివాసం లు అభినందించారు. ఈ అంశంపై శిక్షణ ఇచ్చిన సైన్స్ ఉపాధ్యాయులు ఎస్.శివాజీ, ఎం.రాజిరెడ్డి, ప్రసాద్, సురేష్ బాబు , రవి కుమార్, శ్రీమతి జయలక్షి, భవ్యలను పాఠశాల యాజమాన్యం ప్రశంషించారు.

# సిండికేట్ దందాకు అండగా..

# "ఎక్సైజ్ అధికారులు"

- మొదటి పేజి తరువాయి

అందుతున్నట్లు వాదన వినిపిస్తోంది. ఈ మామూల్లు ఎక్సైజ్ కానిస్టేబుల్ నుంచి ఉన్నతాధికారుల వరకు అందుతున్నట్లు సమాచారం. దీంతో సంబంధిత అధికారులు వైన్స్ షాపులు ,బెల్ట్ షాప్ ల వైపు కన్నెత్తి చూడడం లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎక్సైజ్ అధికారులు మద్యం వ్యాపారస్తులకు కొమ్ము కాయడంతో గ్రామాల్లో 24 గంటలు యేదేచ్ఛగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి.ఏ సందర్భం వచ్చిన బెల్ట్ షాపులు యువత, సామాన్య ప్రజలకు అడ్డాలుగా మారుతున్నాయని,దీంతో యువత సామాన్య ప్రజలు మద్యానికి బానిసై మధ్యమధ్యలో ఏం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి నెలకొందని, ఏ సమయంలో ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. హత్యలు, అత్యాచారాలు, దొంగతనాలు,అల్లర్లు, ఆత్మహత్యలకు బెల్ట్ షాపులు వేదికలవుతున్నాయని, దీంతో గ్రామాలలో క్రైమ్ రేట్ పెరుగుతుంది. ఎక్సైజ్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రతిరోజు ఏదో ఒకచోట మద్యం మత్తులో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైన్స్ షాప్ యజమానులు, ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల రాయపర్తి మండలం కోలన్ పల్లి గ్రామంలో మద్యం మత్తులో అగ్గిపెట్టె కోసం జరిగిన గొడవలో 16 సంవత్సరాల బాలుడు మృతి చెందాడు. ఆ ఘర్షణకు సంబంధించిన సుమారు 14 మంది యువకులు జైలు పాలయ్యారు.ఇంత జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు తమకేమీ తెలియదన్నట్లు గాఢ నిద్రలో జోగుతున్నారని మండల కేంద్రంలో సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులైన స్పందించి మండల పరిధిలో ఇలాంటి ఘటనలు మరొకసారి పునరావృతం కాకుండా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులతో పాటు నిబంధనలు ఉల్లంఘించి వైన్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మేడారం జాతరకు సర్వం సిద్ధం




- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తుందని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు ఏర్పాటు చెయ్యడం జరుగుతుందన్నారు. ఈ నెల 23న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్‌తో పాటు రాష్ట్రపతి వచ్చే అవకాశం ఉందని భక్తులు తల్లులను దర్శించుకోవడానికి క్యు లైన్లు సంఖ్యను పెంచడం జరిగిందని మంత్రి సీతక్క అన్నారు.

**తెలంగాణ కుంభమేళా...** మేడారం మహా జాతరకు అన్ని ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడం జరిగిందని ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు సమ్మక్క సారలమ్మ జాతర జరగనుంది. అయితే ఇప్పటికే భక్తులు పెద్దఎత్తున అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరగనున్న జాతర కోసం అభివృద్ధి పనులను వేగవంతం చేశారు. అధికారులు జంపన్నవాగు పై స్నాన ఘట్టాలు, క్యూ లైన్లు, తాగునీరు, రోడ్లు, బస్టాండ్ అన్ని పనులు పూర్తి చేయడం జరిగిందని మంత్రి సీతక్క అన్నారు.


## వైభవంగా ధ్వజస్తంభం ప్రతిష్టాపన

- **ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు...**



**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి :** తుంగపహాడ్ గ్రామంలో జరిగిన శ్రీ కోదండ రామచంద్ర స్వామి వారి నూతన ద్వజ స్థంభ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువనేత నల్లమోతు సిద్దార్థ, పాక్స్ చైర్మన్ చైర్మన్ శాగం ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్లు సజ్జల శ్రీనివాస్ రెడ్డి, బారెడ్డి అశోక్ రెడ్డి, తుమ్మల ఫణి కుమార్, గ్రామ శాఖ అద్యక్షులు బత్తుల లక్ష్మయ్య, మచ్చ భరత్, చిన్న లింగయ్య, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు...

## గంగమ్మ గుడికి నీటి కష్టాలు



**తరంగాలు కామారెడ్డి:** గంగమ్మ ఆలయానికి నీటి కష్టాలు వచ్చాయంటూ గంగపుత్ర సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం రామారెడ్డి గ్రామ శివారులో గల గంగమ్మ ఆలయం వద్ద బోరు మోటర్ ను పరిసరాల ప్రాంత వ్యవసాయ దారులు బోరు మోటర్ ధ్వంసం చేసి పైపులైను చిందరవందరగా చేసి నీటి ఎద్దడని సృష్టించి ఆవేదన వ్యక్తం చేశారని చెప్పారు. రామారెడ్డి గ్రామ అన్ని కుల సంఘాల ప్రతినిధులకు నమస్క రం తెలిపారు. గ్రామ శివారులో గ్రామానికి శాంతి జరగాలనే ఉద్దేశంతో గంగమ్మ ఆలయాన్ని నిర్మాణం చేపట్టారని అన్నారు. ఇందులో భాగంగా నే బోరు మోటర్ ను బిగించి ఆలయా నిర్మాణం కోసం నీటిని వాడుతున్నామని అన్నారు.ఓర్వలేక, చూడబుద్ధిగాని కొందరు ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు బోరు మోటర్ ను ధ్వంసం చేయడమే కాకుండా పైపులైను చిందరవందర చేసి పడేయడం జరిగింద న్నారు. అన్ని కుల సంఘాల ప్రతినిధులు సంఘటన స్థలాన్ని పరిశీలించి అలాగే పోలీస్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, ఫిర్యాదు చేశామని చెప్పారు. గంగపుత్ర సంఘాని కి, గంగా మాత ఆలయానికి న్యాయం చేయాలని వేడుకున్నారు

## ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి

- మొదటి పేజి తరువాయి

ఇద్దరు విద్యార్థులు గంధం యాకుబు (14), కిన్నెర జంపన్న (12) ఆదివారం సెలవు కావడంతో సరదాగా చెరువు వద్దకు ఈతకు వెళ్లారు.ఈత కొడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తూ మునిగి ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. అప్పటి వరకు తమ కండ్ల ముందే తిరిగిన పిల్లలు విగతజీవులు కావడంతో తల్లిదండ్రుల రోదనలు ఆకాశాన్నంటా యి. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ఇద్దరు విద్యార్థుల అకాల మరణం బాధాకరం అని అన్నారు. చిన్న తనంలో విద్యార్థుల మృతి తమను కలచివేసిందని కన్నీటి పర్యంతమయ్యారు.కటిక పేదరికంలో ఉన్న ఆ కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10, లక్షలు ఎక్స్ రేషియో అందించి బాధ్యత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సానుకూలమైన బడ్జెట్




- **నిధులు ఆచరణలో చిత్తశుద్ధితో అమలు చేయాలి**
- **విలేకరుల సమావేశంలో జూలకంటి రంగారెడ్డి**

**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సానుకూలంగా ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ఈ ప్రభుత్వం ప్రజలకు మేలు చేకూర్చే విధంగా ఓటాన్ బడ్జెట్ ఉందని చెప్పారు. వాస్తవ పరిస్థితులకు దగ్గరగా ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ తయారు చేసినట్టు కనిపిస్తుందన్నారు. విద్యా, వైద్యం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు కనిపిస్తుందన్నారు. వివిధ సామాజిక వర్గాలకు అనుకూలంగా ఉండే విధంగా బడ్జెట్ ఉందని ప్రధానంగా ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుందన్నారు. గత ప్రభుత్వంలో ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని అనేక ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని అనేక రంగాలను విస్మరించారని గుర్తు చేశారు. అలా కాకుండా ఈ ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించే విధంగా చూడాలన్నారు. జిల్లాకు చెందిన మంత్రులు సమీక్ష సమావేశాలకు చేయడమే కాకుండా జిల్లా అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. అవసరాలను గుర్తించి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి వాటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేటాయించిన నిధులు ఆచరణలో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు రవి నాయక్ తిరుపతి రామ్మూర్తి నాయకులు పగిడోజు రామ్మూర్తి, శరాబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కావ్య హాస్పిటల్లో ఎండో క్రైనాలజీలో

# హై ప్రొఫైల్ సేవలు

- డా.కావ్య హాస్పిటల్
- ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్సీని పరిచయం చేసిన తొలి ఆస్పత్రి
- అమ్మానాన్న అండతో ఖండాంతరాల్లో మారుమోగిన డా.కావ్య
- రెండేండ్లలోనే అరుదైన వైద్య సేవలు
- ఆమె ఆలోచనలకు అవార్డుల పంట
- హెల్త్‌కార్డులతో రోగులకు ఎన్నో సౌకర్యాలు
- డా.కావ్యను వరించిన అమెరికా అత్యున్నత ఫెలోషిప్
- నేడు కావ్యహాస్పిటల్స్ రెండో వార్షికోత్సవం

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో:**
**డా.కావ్యచంద్ యాలముడి.** ఇప్పుడీ పేరు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు సుపరిచితమైన పేరు. ఎందుకంటే ఖమ్మం జిల్లా ప్రయివేటు వైద్య రంగంలో ఆమె ఒక సైన్యంలా, మరో ప్రభంజనంలా దూసుకొచ్చి.. నిరంతరం పోటీతత్వంతో ఉండే రంగంలో పోటీపడి తనేంటో నిరూపించుకున్న ధీశాలి. అంతేకాదు.. అనుక్షణం అమ్మనాన్నలు పారుపల్లి ప్రసూన, యాలముడి రవీందర్ ప్రోత్సాహం, అండదండలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా చరిత్రలో మొట్టమొదటి సారిగా అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకున్న ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్‌ను జిల్లాకు పరిచయం చేసిన మార్గదర్శి. ఒకే సారి 169రకాల టెస్టులను ఆలవోకగా చేసేలా హై అడ్వాన్స్‌డ్ ఏఐని జిల్లాకు పరిచయం చేసి, తన హాస్పిటల్‌కు ప్రత్యేకతను తెచ్చిపెట్టిన యువ వైద్యురాలు. ఎండో క్రైనాలజీ, డయాబెటాలజీ, వైద్యంలో ఆరేండ్ల వయసునుండి నూరేండ్ల వయసున్న వారికి సైతం అరుదైన వైద్య సేవలు అందించి ఎందరికో ప్రాణదానం చేశారు. లాభాపేక్షకు తావులేకుండా సేవాభావంతో హాస్పిటల్ నిర్వహిస్తూ మరో పక్క ఖమ్మం నగరంలో ఇటీవల వరదలకు అతలాకుతమై పోయిన నగర వాసులకు అండగా నిలిచారు. వయసులో చిన్నదే అయినా..ఆలోచనలో పెద్ద మనసుతో ఖమ్మంలో వరదల సమయంలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు పెట్టి తన సిబ్బందితో నిరుపేదలకు అక్కున చేర్చుకుని ఉచితంగా ఓపీ సేవలతో పాటు మందులు, నిత్యావసరాలు అందించారు. ప్రతీ మూడు నెలలకు ఓసారి తమ హాస్పిటల్ పేరుతో అనాథలకు, వివిధ ప్రాంతాల్లోని రోగులకు, మానసిక, శారీరక వికలాంగులకు అన్నదానాలు, వస్త్ర దానాలు చేశారు. అందుకే ఆమె ఆలోచనలకు, వైద్య సేవలకు గాను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు, పురస్కారాలు వెతుక్కుటూ వచ్చాయి. ఆమె చేసిన మానవీయ సేవలకు గాను పలు సత్కారాలు, సన్మానాలు, అవార్డులు ఆమె మెడలో హారంలా తణుకుమని మెరిశాయి. నేడు డా.కావ్య హాస్పిటల్స్ రెండో వార్షికోత్సవం సందర్భంగా కెరటం న్యూస్ అందిస్తోన్న ప్రత్యేక కథనం...

**ఖమ్మం జిల్లాకు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్‌ను పరిచయం చేసిన హాస్పిటల్**

సరిగ్గా రెండేండ్ల కిందట ప్రారంభమైన కావ్య హాస్పిటల్స్ తన వైద్య సేవల్లో మిగతా హాస్పిటల్స్‌తో పోటీపడి ఎక్కడ తగ్గకుండా మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించి ఎండో క్రైనాలజీ విభాగంలో హై ప్రొఫైల్ సేవలతో ముందడుగు వేశారు. హాస్పిటల్ ప్రారంభించిన తొలి ఏడాది కాలంలోనే బెంగళూరు, హైదరాబాద్ లాంటి నగరాలకే పరిమితమైన ఏఐ సేవలకు ఆంకురార్పణ చేశారు. మొత్తం మీద హై అడ్వాన్స్‌డ్ సేవలకు శ్రీకారం చుట్టారు. తొలుత జిల్లా చరిత్రలోనే మరే హాస్పిటల్‌లో లేని విధంగా అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని జిల్లా ప్రజలకు మొట్టమొదటి సారిగా దాదాపు ఏడాది కిందటే ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్సీ సేవలను ఆరంభించి ఔరా అనిపించారు. ఒకే సారి 169 రకాల రక్త పరీక్షలతో పాటు వివిధ రకాల డయాగ్నోస్టిక్ సేవలు అందించే ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్‌ను పరిచయం చేసి రికార్డు సృష్టించారు. ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ చేతుల మీదుగా ఏఐని ప్రారంభించుకున్నారు. అప్పట్లో డా.కావ్య హాస్పిటల్స్‌లో ప్రారంభించిన ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ సేవలు ఆసక్తికర చర్చకు తెరలేపడం గమనార్హం. అందులో ప్రధానంగా హార్మోన్లు, షుగర్, విటమిన్, థైరాయిడ్ తదితర 169 రకాల టెస్టులకు కేవలం రెండు గంటల్లోనే రిపోర్టులు అందించే ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ మెషీన్‌ను అందుబాటులోకి తెచ్చారు.

**ఆమె ఆలోచనలకు అవార్డుల పంట**

గడిచిన రెండేండ్లలోనే డా.కావ్యచంద్ వివిధ రకాల అరుదైన వైద్యసేవలు నిర్వహించి జిల్లాలో




తన పేరును సుపరచితం అయ్యేలా చేసుకున్నారు. ఉమ్మడి జిల్లాలో ఏ మారుమూలలకు వెళ్లినా తన పేరు తెలిసిపోయేంతలా ప్రజలకు పరిచయం అయ్యారు. ఈ క్రమంలోనే ఇటీవల హెల్త్‌కార్డులు జారీ చేసి తన వద్దకు వచ్చే వారికి ఏడాదిలో 20శాతం పైగా ల్యాబ్, ఐపీ బిల్లులు, ఓపీ సేవలు ఉచితంగా అందిచారు. అందుకే ఆమె సేవలకు గాను అనేక రకాల జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు ఆమెను వెతుక్కుంటూ వచ్చాయి. అందులో ముఖ్యంగా అగ్ర రాజ్యం అమెరికా అత్యున్నత ఫెలోషిప్‌గా చెప్పుకునే అమెరికన్ కాలేజీ ఆఫ్ ఫిజీషియన్స్ 2024 బిరుదుకు ఎంపికయ్యారు. భారత దేశంలో మొత్తం ఏడుగురికి ఈ బిరుదు ప్రకటించగా అందులో డా.కావ్య ఒకరు కావడం గమనార్హం. 2024 ఏప్రిల్ 18న అమెరికాలోని బోస్టన్‌లో ఈ బిరుదును డా.కావ్యకు అందిస్తారు. దీంతో పాటు 2023 డిసెంబర్‌లో వైద్య రత్న అవార్డును హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో, 2023 నవంబర్‌లో తెలంగాణ బిజినెస్ అవార్డు కింద మోస్ట్ ఇన్నోవేటివ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌గా హైదరాబాద్‌లోని ఎస్ఎన్‌సీ కన్వెన్షన్ హాల్ అత్తాపూర్‌లో అవార్డు అందజేశారు.

**ప్రతిష్టాత్మక అవార్డులు ఆమె సొంతం**

2024 జనవరిలో బిజినెస్ మింట్ ఆర్గన్కైజేషన్ ఫర్ విమెన్ 2023 అవార్డును అందజేశారు. భారతదేశంలో వివిధ రంగాలకు చెందిన మొత్తం 8మంది మహిళలను ఈ అవార్డుకు ఎంపిక చేయగా హెల్త్ కేర్ విభాగంలో డా.కావ్యచంద్‌కు ఈ అవార్డు లభించడం గమనార్హం. దీంతో పాటు ఆర్ఎస్ఎస్‌డీఐ జాతీయ సంస్థ ఆధ్వర్యంలో 'ఆర్టిఫిషియల్ స్వీట్‌నర్స్..'అనే అంశంపై లక్నోలో జరిగిన సదస్సులో డా.కావ్యకు ముఖ్య వక్తగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. దీంతో పాటు అండర్ 35ఏజ్ గ్రూప్‌లో హెల్త్‌కేర్ విభాగంలో ఆల్ ఓవర్ ఇండియాలో పది మంది యువతులను ఎంపిక చేసిన'ఇన్‌సైట్ సక్సెస్.. అనే మేగజీన్ డా.కావ్య పరిచర్యను ప్రధానంగా ప్రచురించి ఘనంగా సత్కరించింది. యున్కైటెడ్ కింగ్‌డమ్ (యూకే) నుండి ఎఫ్ఆర్ఎస్‌పీహెచ్ 2023 డిసెంబర్‌లో లండన్ మీడియాలో డా.కావ్యను ప్రశంసిస్తూ కథనం వెలువరించారు. ఇలా ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంత రాలకు చాటిచెప్పి తన ప్రత్యేకతను చాటుకున్నారు. దీంతో పాటు ఇటీవల ఐఎస్ఓ 9001,2015 సర్టిఫికెట్‌ను అందుకుని డా.కావ్య హాస్పిటల్స్ జిల్లాలో సంచలనం క్రియేట్ చేయడం కొసమెరుపు. అందుకే ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలువురు రోగులు డా.కావ్య హాస్పిటల్స్‌కు క్యూ కట్టారు. ఆమె సేవలను పొందేందుకు ఆరాటపడుతున్నారు.



**మూడో ఏడాదిలో మరిన్ని విజయాలు సాధిస్తాం.**

**డా.కావ్యచంద్ యాలముడి, ప్రముఖ ఎండో క్రైనాలజిస్ట్, తొలి మహిళా ఫిజీషియన్**

మొదటి రెండేండ్లలో జిల్లా ప్రజల సహకారంతో అనేక రకాల మైలురాళ్లు అధిగమించాం. జిల్లాకు తొలిసారిగా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్సీని పరిచయం చేయడం చాలా ఆనందంగా ఉంది. ఐఎస్ఓ సర్టిఫికెట్, అనేక పురస్కారాలు, అవార్డులు రావడంతో నాపై ఇంకా బాధ్యత పెరిగింది. ఈ ఏడాది మరిన్ని సేవలు అందించేందుకు కృషిచేస్తాము. నా విదుల్లో నిత్యం నా వెంట ఉండి ప్రోత్స హిస్తున్న అమ్మానాన్నల సహకారం ఎన్నటికీ మరువ ను. వైద్య సేవల్లో నా వెంట ఉండి సేవలు అందిస్తున్న నా సిబ్బంది, మీడియా మిత్రులు, తదితరుల సహకారం మరువను. ఈ ఏడాదిలో రోగులకు లాభాపేక్షలేని సేవలు అందిస్తాం.నా సేవలకు అనేక అవార్డులు దక్కడం సంతోషంగా ఉంది.

---

# ఖమ్మం లుంబిని హాస్పిటల్‌లో పుట్టిన బేబీ మృతి

**లుంబిని డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే బేబీ మృతి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** నగరంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న లుంబిని హాస్పిటల్ వైద్యురాలి నిర్లక్ష్యంగా పుట్టిన బేబీ మృతిచెందింది. కుటుంబ సభ్యులు న్యాయం చేయాలని రోడ్డుపై రాస్తోరోకో చేశారు. పొదిల శ్రీదేవి,యాకన్న దంపతుల కు ఐదేళ్లకు అందిన సంతానం. శ్రీదేవికి 9 నెలల 14 రోజులు గడిచినప్పటికి కాన్పు చేయడంలో డాక్టర్ నిర్లక్ష్యం వహించిందని ఆరోపణ చేశారు.శ్రీదేవి పురిటి నొప్పులతో బాధపడుతుండగా ఆదివారం తెల్లవారుజామున 3గంటలకు హాస్పిటల్‌కు తీసుకు వచ్చారు. డాక్టర్ వచ్చే వరకు నర్సులు వైద్యం అందించడం తెల్లారుజమున డాక్టర్ 6 గంటలకు రావడంతో బేబీ మృతి చెందిందన కారణాన్ని బట్టి బేబీ తల్లిదండ్రులు రోధిస్తున్నారు డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే మా బేబీ చనిపోయిందని తమకు న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించారు. వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# 2004-05 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పర్వతగిరి.ఫిబ్రవరి11(తరంగాలు):-**పర్వతగిరి మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-2005 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం మండల పరిధిలోని పర్వతగిరి జెడ్పీఎస్ఎస్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2004-05 విద్య సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ప్రస్తుతం ఎక్కడెక్కడో ఉన్న ఉన్నత స్థాయిలో స్థిరపడ్డ వారందరి వారి హోదాలను మరిచి ఒకరినొకరు కలుసుకొని వారి వారి కుటుంబ పరిస్థితులు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమర వేసుకున్నారు పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ





మనోభావాలను వ్యక్తపరిచారు చాలా సంవత్సరాల తర్వాత ఈ పాఠశాలలో తమ విద్యార్థులను తోటి ఉపాధ్యాయులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఉపాధ్యాయులు తెలియజేశారు. స్కూలుకు అవసరమున్న ఒక్క బ్యాటరీ మరియు చార్జర్ స్కూలుకు డొనేషన్ చేయడం జరిగింది.అనంతరం ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపకం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్య నేర్పిన ఉపాధ్యాయులు రామ్ బ్రహ్మచారి, పాక రమేష్, ఉషశ్రీ, సునీత, విద్యాసాగర్, శేఖర్, భాస్కర్, అటెండర్లు కొమురయ్య, మల్లయ్య, రాజు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎఫ్.ఎల్.సీ ప్రక్రియను పరిశీలించిన కేంద్ర ఎఫ్ఎల్‌సిల పరిశీలకులు తిలైవెల్



**వరంగల్ బ్యూరో ఫిబ్రవరి11 (తరంగాలు):** ఎఫ్. ఎల్.సి ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని పాండిచేరి రాష్ట్ర ఎఫ్.ఎల్.సిల నోడల్ అధికారి, ఎఫ్.ఎల్.సి జిల్లా పరిశీలకులు తిలైవెల్ .బి అన్నారు. ఆదివారం ఆయన జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యతో కలసి వరంగల్ ఎనుమా ముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎంల గోదాముల వద్ద కొనసాగుతున్న ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియను పరిశీలిం చారు. అనంతరం ఈవీఎంల ఎఫ్ఎల్సి ప్రక్రియ గురించి ఆయన ఆర్డీఓ, అధికారులను అడిగి తెలుసు కొని కొనసాగుతున్న ఎఫ్ఎల్సిల ప్రక్రియను తిలైవెల్.బి పరిశీలించారు. ప్రతి ఎఫ్.ఎల్.సిను క్షుణ్ణంగా పరిశీలి ంచాలని, ఈసిఐఎల్ ఇంజనీర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వాసు చంద్ర, ఎన్నికల పర్యవేక్ష కులు రమేష్, నాయబ్ తహశీల్దార్లు హనీఫ్, రంజిత్, రాజకీయ పార్టీల ప్రతినిధులు అనిల్ కుమార్, రాజేష్, వసీం, ఈసీఐఎల్ ఇంజనీర్లు, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎర్రబెల్లి దయాకర్ రావు



**వరంగల్ బ్యూరో ఫిబ్రవరి 11 ( తరంగాలు):-** రాయపర్తి మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఆలయ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయగా జరుగుతున్న పనులను బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ గూబ యకమ్మ,సన్నూరు గ్రామ మాజీ సర్పంచ్ సారయ్య,ఎంపీటీసీ గోవింద్ నాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు పలు వూరు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ రామా క్లినిక్ ప్రారంభోత్సవం

- **సీనియర్ జనరల్ సర్జన్ డాక్టర్ కె సుధాకర్ రెడ్డి**





**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి :** హనుమకొండ నగరంలోని కాకాజి కాలనీలో సీనియర్ జనరల్ సర్జన్ డాక్టర్ కె సుధాకర్ రెడ్డి ఆశీస్సులతో శ్రీరామ క్లినిక్ ను ప్రారంభించడం జరిగింది. ఈ క్లినిక్ యజమాన్యం బూర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఆదివారం సీనియర్ జనరల్ సర్జన్ డాక్టర్ కె సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై క్లినిక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లినిక్ యాజమాన్యం బూర శ్రీనివాస్ మాట్లాడుతూ... నగరంలోని పేద మధ్యతరగతి కుటుంబాలకు సేవలు అందించేందుకు ఈ క్లినిక్ ను ప్రారంభించడం జరిగిందని ఈ క్లినిక్ లో సీనియర్ డాక్టర్లచే సేవాధి కార్యక్రమాలు నిర్వహించేందుకు తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ శ్రీరామ క్లినిక్ లో సీనియర్ జనరల్ సర్జన్ డాక్టర్ కే సుధాకరరెడ్డి (ఎం.ఎస్) న్యూరో సర్జన్ డాక్టర్ పి.సాయి కిరణ్(ఎంఎస్. ఎంసిహెచ్.నిమ్స్), చర్మవ్యాధుల నిపుణురాలు డాక్టర్ ఏ సుహాసిని( ఎండి,డివిఎల్), ఫిజీషియన్,డయాబెటాలజిస్ట్ డాక్టర్ కురుమిళ్ళ అర్చన (ఎం.డి. జనరల్ మెడిసిన్) ల సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వైద్యం కోసమై అపాయింట్మెంట్ కోసం 8977458470 నెంబర్ ను సంప్రదించగలరని తెలిపారు.

## హనుమాన్ నగర్ కాలనీ ముఖ ద్వారానికి శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





**తరంగాలు / హన్మకొండ ప్రతినిధి :** హన్మకొండ జిల్లా కేంద్రంలోని 54వ డివిజన్ లో హనుమాన్ నగర్ అభివృద్ధి పరస్పర సహాయక సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఓదెల సంపత్,ప్రధాన కార్యదర్శి కందికొండ రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కాలనీ ముఖద్వారానికి (ఆర్చ్) వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నగరాన్ని వేగంగా అభివృద్ధి పరిచేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొండుక.ప్రదీప్ కుమార్,నల్లా సత్యనారాయణ,గుంటీ స్వప్న,నిఖిల్,వరుణ్ గౌడ్, సుమన్,సునీల్, సురేష్, నవీన్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క



**తరంగాలు ప్రతినిధి/ములుగు:** ఏటూరునాగారం మండలం లోని బూటారం ఎలిషెట్టిపల్లి గ్రామాల మధ్య వాగు పై 4 కోట్ల 5 లక్షల రూపాయల నిధులతో హై లెవల్ వంతెన (బ్రిడ్జి) నిర్మాణానికి పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరదల వల్ల జంపన్నవాగు పొంగడంతో ఎలిషెట్టిపల్లి గ్రామానికి రోడ్డు నిర్మాణం సరిగా లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో 4 కోట్ల 5 లక్షల రూపాయలతో నిధులు కేటాయించి బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేసినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఎ పిఓ అంకిత్, అదనపు కలెక్టర్ లోకల్ బాడిస్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవిన్యూ డి. వేణు గోపాల్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధిలు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాలకు మేలు చేకూర్చే బడ్జెట్




- **నగర కాంగ్రెస్ అధ్యక్షులు, పి సి సి సభ్యులు మహమ్మద్ జావేద్**
- **జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు, పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం**
- **రేవంత్, భట్టి చిత్రపటాలకు పాలాభిషేకం**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అట్టడుగు వర్గాల ప్రజలకూ మేలు చేసే విధంగా ఉందని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తెలిపారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు వీరభద్రంతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ , పుచ్చకాయల వీరభద్రం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి గతంలో ఒక ముఖ్యమంత్రి, డిప్యూటీ స్పీకర్ ను, డిప్యూటీ సీఎంను, ఆర్థిక శాఖ మంత్రి నీ చూడటంతో రాజకీయ పరంగా జిల్లాకు సార్థకత సంతరించుకుందని తెలిపారు. ఖమ్మం జిల్లాకు చెందిన వ్యక్తి అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టడం ఎంతో ఆనందాన్నిచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టే బడ్జెట్లు కార్పొరేట్ సంస్థలకు ఊతమిచ్చేలా ఉండేవని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ బడ్జెట్ మాత్రం అందుకు భిన్నంగా తయారు చేయబడిందని తెలిపారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రతి ఒక్కరు చేయాలని రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉంటే అభివృద్ధిని పరుగులు పెట్టించొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకులు బి యచ్ రబ్బాని, జిల్లా సేవాదళ్ అద్యక్షులు గౌస్, నియోజక వర్గ సోషల్ మీడియా కన్వీనర్ ఏలూరి రవికుమార్,నగర మైనారిటీ అద్యక్షులు అబ్బాస్ భేగ్, వాసిం, ముజాహిద్దీన్, అహ్మద్, రియాజ్, ముక్రమ్, జాని, మున్వర్, కృష్ణమూర్తి, అమరనేని బాబురావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు కాంగ్రెస్ సర్కార్ గౌరవం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవించింది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం జాతర ఉత్సవ కమిటీలో ఎంపీ వద్దిరాజుకు మరోసారి అవకాశం కల్పించాలని ప్రభుత్వపరంగా ప్రతిపాదించడం విశేషం. సాధారణంగా పాలక పార్టీకి చెందిన, అనుకూలమైనవారిని మాత్రమే మేడారం జాతర ఉత్సవ కమిటీలో అవకాశం కల్పిస్తారు. అయితే గత జాతర ఉత్సవ కమిటీలో స్థానం గల వద్దిరాజు రవిచంద్రకు ఈసారి కూడా స్థానం కల్పించాలని మంత్రి సీతక్క లిఖిత పూర్వక లేఖ ద్వారా ప్రతిపాదించడం గమనార్హం. తద్వారా కాంగ్రెస్ సర్కారు సమ్మక్క, సారలమ్మ దేవతల భక్తుడైన వద్దిరాజు రవిచంద్రకు సముచిత గౌరవాన్ని కల్పించిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మంత్రి సీతక్క ప్రతిపాదనల ప్రకారం దేవాదాయ శాఖ ఈమేరకు నివేదికను కోరుతూ ఉత్తర్వు జారీ చేసింది. ఇందులో భాగంగానే మేడారం ఉత్సవ కమిటీ చైర్మెన్ గా అర్రెం లచ్చు పటేల్ ను, సభ్యులుగా మిల్కూరి అయిలయ్య, కోడి గోపాల్, గంగెర్ల రాజారత్నం, కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, యాపా అశోక్, పోరీక నారాయణ్ సింగ్, ముంజల భిక్షపతి, సుంచ హైమావతి, చామర్తి కిషోర్, కొర్రం అబ్బయ్య, ఆల శశిధర్, వద్దిరాజు రవిచంద్ర, అంకం క్రిష్ణమూర్తిలను, ఎక్స్ అఫీషియో మెంబర్ గా సిద్దబోయిన జగ్గారావును నియమించాలని మంత్రి సీతక్క ప్రతిపాదించారు. ఈ కమిటీ నియామకానికి సంబంధించిన పూర్తి నివేదికు సమర్పించాల్సిందిగా దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ అధికార వర్గాలను ఆదేశించారు.

# మరమ్మత్తులకు నోచుకోని చేతి పంపు

- **పట్టించుకోని అధికారులు**



**వరంగల్ బ్యూరో (తరంగాలు):** ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలోని గీసుగొండ మండలం పరిధిలోని 15 వ డివిజన్ గొర్రెకుంట గ్రామం అంగన్వాడీ కేంద్రం పరిసరాల్లో చేతి పంపు నిరుపయోగంగా ఉంది.గతంలో ఎంతో మంది ప్రజల కుటుంబాలకు అవసరాల నిమిత్తం సుమారు గత 15 సంవత్సరాలు క్రితం గ్రామ పంచాయితీ పరిధిలో అంగన్వాడీ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు నీటిని అందించిన ఈ చేతి పంపు నేడు నిరుపయోగ వస్తువుగా మారింది.చేతి పంపు ఏ కొంత ఇబ్బంది పెట్టిన దానిని సరి చేయడానికి మెకానిక్ లు లేకపోవడంతో రోజులు,నెలలు అని తేడా లేకుండా పనికిరాని వస్తువుల తయారైంది.నిజానికి ఈ చేతి పంపు విషయమే ఇలా ఉంటే గ్రామ,మండలం,జిల్లా వ్యాప్తంగా మరమ్మతులకు నోచు కోకుండా, ప్రమాదంగా మారిన చేతి పంపులు మరెన్నో. వాస్తవ ంగా చెప్పుకుంటే వీటిని మరమ్మత్తులు చేయడానికి ప్రత్యేకంగా కొందరికి శిక్షణ ఇప్పించి విధుల్లోకి తీసుకున్నట్టు వార్తలు కూడా వినిపించిన,అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థంకావడం లేదు.ఇకనైనా అధికారులు చుట్టం చూపుగా వచ్చి చూద్దాం చేద్దాం లే అని కాకుండా వెంటనే మరమ్మత్తు చేస్తే బాగుంటుందని స్థానికులు కోరారు.

# చిగురించిన చిన్ననాటి స్నేహం...

**తరంగాలు/వర్ధన్నపేట:** అయినవోలు మండలం పంతిని గ్రామంలో 20 సంవత్సరాల క్రితం ఒకే పాఠశాలలో చదువుకున్న 2004 2005 సంవత్సరానికి చెందిన విద్యార్థులు ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా 20 సంవత్సరాల తర్వాత చిన్ననాడు ఆడి పాడిన పాఠశాలలో కలుసుకొని చిన్నటి మధుర జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. దీంతో పంతిని జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల ఆవరణంలో పండగ వాతావరణం నెలకొంది.ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని బాగోగులు తెలుసుకున్నారు. తెలుసుకొని ఆనందాలను వ్యక్తం చేశారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పించిన గురువులకు సన్మానం నిర్వహించి వారి ఆశీర్వాదం తీసుకొని కృతజ్ఞతలు తెలియజేశారు. స్నేహితులతో నూతన ఫోటోలు దిగి కొత్త జ్ఞాపకాలను పదిలం చేసుకొని ఎవరివారు ఏ స్థాయిలో ఉన్నారో ఏ వృత్తిలో నిర్వర్తిస్తున్నారో తెలుసుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి ,సంపత్ రావు,సదానంద,విటోబ,రవి కిరణ్, వైకుంటారావులు పాల్గొని అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ 20 సంవత్సరల తరువాత మమ్మల్ని గుర్తుంచుకొని ఈ కార్యక్రమ ఆహ్వానించడం చాలా సంతోషం గా ఉండని అందాన్ని వ్యక్త చేసి అందరూ తమతమ వృత్తి లో ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు.



## రాజయ్య భౌతిక దేహానికి నివాళులర్పించిన పిఏసిఎస్ చైర్మెన్ కొడగాని రాజేష్ ఖన్నా



**తరంగాలు/వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తిప్పారపు రాజయ్య మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పిఏసిఎస్ చైర్మెన్ కౌడగాని రాజేష్ ఖన్నా రాజయ్య భౌతిక దేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పిఏసిఎస్ చైర్మన్ తో పాటు భౌతిక దేహాన్ని సందర్శించిన వారిలో ఏఎంసి చైర్మెన్ కమ్మగోని స్వామిరాయుడు,తాళ్ళపెల్లి యాదగిరి, రాజేంద్రప్రసాద్ నాగులగాని శ్రీనివాస్ ,రవి, రాజులు కదం మహేందర్, జన్ను రాములు, కారోబార్, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న జరిగే పారిశ్రామిక గ్రామీణ సమ్మెను జయప్రదం చేయండి : ఏఐకేఎంఎస్ ఏకే ఖాసిం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం కొణిజర్ల :** ఫిబ్రవరి 16న జరిగే పరిశ్రామిక .సమ్మె గ్రామీణ బందులో పాల్గొని జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఎస్.కె ఖాసిం పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని జాతీయ కార్మిక సంఘాలు రైతు సంఘాలు ఎస్ కే యం జాతీయ సంఘాలు పిలుపులను జయప్రదం చేయాలని గ్రామీణ ప్రాంత రైతాంగాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆదివారం కొణిజర్ల మండలం రామ నరసయ్య నగర్ లో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది 16వ తారీఖున జరిగే బందు ను సిపిఐ ఎంఎల్ నువ్వు డెమోక్రసీ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతుందని ఈరోజు సాలె బంజర. రామ నర్సయ్య నగర్. అన్నవరం,ఎన్టీఆర్ నగర్.గ్రామాల్లో కరపత్రాలు పోస్టర్లు వేసి ప్రచారం చేయడం జరిగింది నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల. కార్మికులమౌలిక సమస్యలను విస్మరించి ప్రజలను విభజించి పాలించే వైఖరితో మత వైశ్యామ్యాలను రెచ్చగొడుతుందని అన్నారు అన్నదాత చేతు లోఉన్న భూమిని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే కుట్ర చేస్తున్నదని నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తెచ్చి కార్మికులఉపాధిని దెబ్బతీస్తున్నదని అన్నారు అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో ప్రభుత్వం రంగ సంస్థలను సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్ల పరం చేస్తుందని అన్నారు సింగరేణి లో నాలుగుబొగ్గు గనులను వేలం ఏయటానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నదని దేశంలో బిఎస్ఎన్ఎల్ కరెంటు బ్యాంకు రంగం ఎల్ఐసి రంగాలను ప్రైవేటుపరం చేస్తున్నదని ఈ విధానవల్ల దేశంలో ఉద్యోగ భద్రత తో పాటు దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉందని అన్నారు తొమ్మిదో తారీఖు కారేపల్లి లో దివ్యాంగులు వికలాంగులు మీసేవ సెంటర్లో గంటల తరబడి ఉన్నా కూడా అంతరాయం జరిగితే దివ్యాంగులు వికలాంగులు రాస్తారోకో చేస్తే సిపిఎం. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలు సంఘీభావం తెలిపితే వాళ్లపైన పోలీసులు అక్రమంగా కేసులు పెట్టారని ఈ కేసుల్ని వెంటనే ఉపసరించుకోవాలని అఖిలభారత రైతు కూలీ సంఘం ఒక ప్రకటనలో కోరారు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పఠాన్ ఖాసింఖాన్. ఆంగోత్ భాష. కోయిడ వెంకటేశ్వర్లు. ఇస్లావత్ కృష్ణ. అనంతరామయ్య. తదితరులు పాల్గొన్నారు

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో కృతజ్ఞతలు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** హనుమకొండ లోని ఏకశిలా పార్కు తాను నాయక్ విగ్రహం కూడలిలో ఎల్హెచ్పి స్ నాయకుడు లావుడియా రవినాయక్,ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ జయంతి దినమును (ఫిబ్రవరి 15) ప్రభుత్వ%శీ% సెలవు దినముగా ప్రకటించడాన్ని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పారిక ఈశ్వర్ నాయక్ పాల్గొని తెలంగాణలో సుమారు 10 శాతం జనాభా కలిగినటువంటి లంబాడ జాతి,యొక్క ఆరాధ్య దైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును ప్రభుత్వం ఐచ్చిక సెలవు దినంగా కాకుండా సాధారణ సెలవు దినం ప్రకటిస్తే బాగుంటుందని.సోమవారం రోజున జరిగే అసెంబ్లీ సమావేశంలో సంపూర్ణ సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే గిరిజన రాష్ట్ర నాయకులు బానోత్ నవీన్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి సహకరించిన గిరిజన ఎమ్మెల్యేలకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు లకు గిరిజన జాతి తరపున కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు.అలాగే రాష్ట్రవ్యాప్తంగా లంబాడా గిరిజన ప్రజలు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రతి తండా తండాన,గ్రామాన జరుపుకోవాలని,15వ తారీఖున హనంకొండ లోని బంజారా భవన్ లో జరగబోయే శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రజలు విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జై సింగ్ రాథోడ్ ట్రైబల్ జేఏసీ,పారిక ఈశ్వర్ సింగ్ నాయక్,లావుడియా రాజేష్ నాయక్,సమ్మయ్య రాథోడ్,సునీల్ నాయక్,వెంకట్ నాయక్,తిరుపతి,దేవేందర్, పరమేష్,మాలోత్ బికు,రమేష్ నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన

- **ప్రత్యేక పూజలు నిర్వహించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి**

**తరంగాలు/పాలకుర్తి:** పాలకుర్తి మండలంలోని చీమలయబయి తండా గ్రామంలో శ్రీ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సోదరిమణులతో కలిసి ఝాన్సమ్మ ఆడి పాడి సందడి చేశారు. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి



మాట్లాడుతూ గిరిజన ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు, గిరిజనుల అభివృద్ధి కి పెద్ద పీట వెయ్యలనే ఆలోచనలో ప్రభుత్వం చూస్తుందని అన్నారు. ఆహ్వానించినదుకు గ్రామ ప్రజలకు ప్రత్యక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, అడ్డురి రవీందర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ రాఘవరావు, రమణ రెడ్డి,మాజీ ఎంపీపీలు యకసోమయ్యా, శ్రీనివాస్, భార్గవ్, జలగం కుమార్, భాస్కర్, కిషన్ నాయక్, బికోజు, గిరిజన సోదర సోదరీమణులు, పార్టీ ముఖ్యనాయకులు, అనుబంధ సంఘ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఏజెన్సీ గీత కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

- **సినీ నటుడు సుమన్ తల్వార్**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ఏజెన్సీ ప్రాంతంలో 50 ఏళ్లుగా తాటి చెట్లు ఎక్కి జీవిస్తున్న గీత కార్మికులకు అబ్కారి శాఖ గుర్తింపు కార్డులు ఇవ్వాలని సినీ నటుడు సుమన్ తల్వార్ అన్నారు. నర్సంపేట మండలం సర్వాపురం,ద్వారక పేట గౌడ సంఘాల ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ ఆలయంలో కంఠ మహేశ్వరుని ఉత్సవాలను సుమన్ తల్వార్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గౌడ వృత్తిని నిర్వీర్యం చేసేందుకు ఇతర కులస్థులు తాటి చెట్లు ఎ.క్కుతున్నారన్నారు.ఎన్నో ఏళ్లుగా గీత కార్మికులకు గుర్తింపు కార్డులు లేక పోవడంతో ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్థిక సహాయం, ఎక్స్ గ్రేషియా, సంక్షేమ పథకాలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గీత కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉండాలని సూచించారు. రాజ్యాంగం ద్వారా లభించాల్సిన విద్య,వైద్య, ఉద్యోగ,రాజకీయ అవకాశాలు దక్కాల ంటే రాజకీయాలకు అతీతంగా రాష్ట్రం లోని అన్ని గౌడ సంఘాలు ఐక్య పోరాటాలు చేయాలన్నారు.మూడు రోజుల పాటు నిర్వహించే రేణుక, ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు మన సంస్కృతి



కి అద్దం పడతాయాని సుమన్ తల్వార్ తెలిపారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సుమన్ తల్వార్ ను పూల బొకే, షాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్,జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు శీలం వీరన్న గౌడ్, రాష్ట్రప్రచారం కార్యదర్శి గోడిశాల సదా నందం గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్,మచ్చిక రాజు గౌడ్,రామగోని సుధాకర్ గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్,కల్లెపు వెంకట్ గౌడ్,కొండలే రాము గౌడ్,గంధసిరి సాంబ్రాజ్యం గౌడ్, వెంకట్ గౌడ్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**-ఝాన్సి రాజేందర్ రెడ్డి**



**తరంగాలు/పాలకుర్తి:** ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో సముచిత స్థానం దక్కుతుందని పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్ ఝాన్సి రాజేందర్ రెడ్డి అన్నారు. పెద్దవంగర మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రాబోయే ఎన్నికలపై నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు యుద్దానికి సిద్ధంగా ఉండాలి.పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలి.పెద్దవంగర మండలంలో సుమారు ఐదు వేల మెజారిటీ అందించారు. అదే ఉతేజంతో ముందుకు వెళ్ళాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందేలా చూడాలన్నారు. ప్రభుత్వ పని తీరును ప్రజలకు వివరించాలన్నారు .పాలకుర్తి నియోజకవర్గం దశబ్దకాలం నుండి అభివృద్ధికి నోచుకోలేదని, నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తామని స్పష్టం చేశారు. నా నియోజకవర్గంలో భూకబ్జా అనే మాట వినపడకూడదు, అలా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు, కచ్చితంగా తగిన చర్యలు ఉంటాయి, ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా నాయకులు వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, బొబ్బాల రమణా రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకన్న, రంగు మురళి, శ్యాం, సీతారాం నాయక్, కరుణాకర్, వేణు, సతీష్, సైదులు, యూత్ అధ్యక్షులు హరీష్, పార్టీ ముఖ్యనాయకులు, వివిధ అనుబంధ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మొబైల్ షాప్ ప్రారంభించిన నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**తరంగాలు/కొడకండ్ల:** కొడకండ్ల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వినాయక మొబైల్ షాప్ ను నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం కొడకండ్ల మండల కేంద్రంలో సీతారాం గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పనస వీరయ్య ప్రథమ పుత్రుడు రాంబాబు వివాహ వేడుకల్లో నూతన వదువరులను ఆశీర్వదించారు.యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి వంశీ తాత తుమ్మ నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు .విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రెడ్డి వారి ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు .వారి వెంట మండల అధ్యక్షులు సురేష్ నాయక్, బొబ్బాల రమణ రెడ్డి, రాజేష్ నాయక్, మోహన్, తదితరులు, ఉన్నారు.

## సినీ హీరో సుమన్ ను సన్మానించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**తరంగాలు / హనుమకొండ ప్రతినిధి:** నాలుగు దశాబ్దాల సినీ దిగ్గజం దాదాపు 700 సినిమాలు, 10 భాషల్లో నటించిన సినీ నటుడు కేసరి సుమన్ ను హన్మకొండ లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, సామాజిక వేత్త ఇ.వి. శ్రీనివాస్ రావు, న్యాయవాది యర్రంశెట్టి రాఘవ రావు,శ్యామల గణేష్ లు పూల మొక్కతో ఆహ్వానించి తిరుమల శాలువతో ఘనంగా సత్కరించి భద్రకాళి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో మహేందర్ గౌడ్,ధనుంజయ గౌడ్,గుండం శ్రీనివాస్,ప్రమోద్, ప్రనీత్,రవీందర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## 16న గ్రామీన బంద్‌ను జయప్రదం చేయండి

**-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బోట్ల చక్రపాణి**



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న జరిగే సమ్మె భారత్ బందును జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బోట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. ఆదివారం ప్రజాసంఘాల మండల సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు దర్శనాలసంపత్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి చక్రపాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ మోడీ తన అనుచరులకు కంట పెడుతూ దేశ సంపను దోచుకుంటున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలనుపై చార్జి సీటు ప్రకటిస్తూ ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. ఎన్సిడిసి నుండి వృత్తిదారులకు రావలసిన నిధులను బిజెపి ప్రభుత్వం విడుదల చేయడం లేదు అన్నారు రైతులను నష్టం చేసే చట్టాలను తీసుకొస్తున్నారని,గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న దేశవ్యాప్తంగా జరిగే సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలని కార్మిక ,కర్షకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల గౌరవ సలహాదారులు గుండెకారి మహేందర్, మండల అధ్యక్షులు మడిగి నాగరాజు, మండల నాయకులు కే శంకర్ రెడ్డి, కెవిపిఎస్ మండల కార్యదర్శి గబ్బెట రామ్ కుమార్,వృత్త సంఘాల నాయకులు బొమ్మ కంటి యాకయ్య, వర్కాల్ గోపాల్ రావు, కుమారస్వామి,ఆనంద%శీ%,పోచమ్మ, తదితరులు పాల్గొన్నారు.